06–05–2020

అమరావతి

# కోవిడ్ –19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- అమరావతి: వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఏపీకి చెందిన వలస కూలీలు, అలాగే రాష్ట్రంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వలసకూలీలల తరలింపు విధానాలపై చర్చ
- విదేశాలనుంచి, వివిధ రాష్ట్రాలనుంచి దాదాపు 1.5లక్షల మంది వచ్చే అవకాశాలున్నాయని తెలిపిన అధికారులు

## విదేశాలనుంచి వచ్చేవారు ఆమూడు ఎయిర్‌పోర్టులకు:

- విదేశాల నుంచి విమానాల్లో వచ్చేవారు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ఎయిర్‌పోర్టులకు చేరుకుంటారని తెలిపిన అధికారులు
- వారికి అక్కడే మెడికల్ స్క్రీనింగ్ చేయిస్తామన్న అధికారులు
- మార్గదర్శకాల ప్రకారం వారిని క్వారంటైన్ చేసి పర్యవేక్షణ చేస్తామని వెల్లడి
- ఆ తర్వాతే వారిని స్వస్థలాలకు పంపిస్తామన్న అధికారులు
- విదేశాలనుంచి వస్తున్న వారిలో ఆయా దేశాల్లో కరోనా తీవ్రత ఆధారంగా వారిని వర్గీకరిస్తున్నామన్న అధికారులు

- అలాగే గల్ఫ్ దేశాల నుంచి వస్తున్న వారికి కూడా క్వారంటైన్ సదుపాయాలపై దృష్టిపెట్టాలన్న ముఖ్యమంత్రి
- మహారాష్ట్రలోని థానే నుంచి 1000 మందికిపైగా వలసకూలీలు గుంతకల్ వచ్చారని తెలిపిన అధికారులు
- వీరందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్న అధికారులు
- థానేలో కేసుల తీవ్రత అధికంగా ఉందని, వీరిని పర్యవేక్షించాల్సి ఉందని తెలిపిన అధికారులు
- సరిహద్దుల్లో 9  చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు
- పోలీసులు, వైద్య బృందాలు సమన్వయం చేసుకుంటాయన్న అధికారులు
- వలసకూలీల విషయంలో ఉదారంగా ఉండాలని అధికారులకు స్పష్టంచేసిన సీఎం
- ఏపీలో ఉన్న ఇతర రాష్ట్రాల కూలీలకు షెల్టర్ ఏర్పాటుచేసి వారికి భోజనం, తదితర సదుపాయాలు ఇవ్వండి:
- వివిధ పరిశ్రమల్లో పనులకు వెళ్తానంటే.. వారికి సహకారం అందించండి:
- తమ తమ రాష్ట్రాలకు వెళ్లిపోతామంటే... వారికి కావాల్సిన ప్రయాణ ఏర్పాటు చేయండి:
- దీనికి అవసరమైన ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.., ఈవిషయంలో సంకోచించాల్సిన అవసరంలేదు: సీఎం

- చొరవ తీసుకుని వారికి తగిన విధంగా సహాయం చేయండి:
- వెళ్లేటప్పుడు దారి ఖర్చుల కింద రూ.500లు రూపాయలు ఒక్కో కూలీకి ఇవ్వండి:
- అలాగే ఇతర రాష్ట్రాల్లో ఉన్న మన కూలీలు ఇక్కడకు వచ్చేందుకు ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు ముందుకురాని పరిస్థితులు ఉంటే.. వెనకడుగు వేయవద్దు:
- అవసరమైన పక్షంలో వారికీ ప్రయాణ సదుపాయాలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పించాలి: సీఎం
- మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నవారి ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం ఆదేశం:
- డిశ్చార్జి కేసుకు సంబంధించి పటిష్టమైన ప్రోటోకాల్ పాటిస్తున్నామని అధికారులు వెల్లడి
- వరుసగా రెండు పరీక్షల్లో నెగెటివ్ వస్తేనే డిశ్చార్జి చేస్తున్నామని వెల్లడి
- కోవిడ్ – కేసుల డిశ్చార్జిలో దేశ సగటు 28.63 శాతం అయితే రాష్ట్రంలో 41.02 శాతం అలాగే పాజిటివిటీ రేటు కూడా రాష్ట్రంలో 1.26 శాతం అయితే దేశంలో 3.87 శాతం ఉందని వెల్లడించిన అధికారులు

- టెలిమెడిసిన్‌లో భాగంగా సబ్ సెంటర్లకు మందులు పంపించి... డాక్టర్ల ఇచ్చిన ప్రిస్కిప్షన్‌మేరకు వారికి పంపిణీచేస్తున్నామని తెలిపిన అధికారులు

**వ్యవసాయం అనుబంధ రంగాలు :**

- రైతులకు అండగా నిలిచేందుకు తగినంతమేర సేకరణ చేయాలన సీఎం
- ఎక్కడ రైతులు సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే స్పందించాలన్న సీఎం
- ఈ విషయంలో అ«ధికారులు అగ్రెసివ్‌గా ఉండాలని మరోమారు స్పష్టంచేసిన ముఖ్యమంత్రి